


# అంకితభావానికి అందలం

## మత్కేపల్లి మార్కెట్ కమిటీ తొలి చైర్మన్‌గా 'అంబటి'

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అంకితభావంతో కూడిన ఎన్నో ఏండ్ల నిరీక్షణ..మరెన్నో ఏండ్ల పోరాటానికి, నిబద్ధతకు సరైన గౌరవం దక్కింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఉన్న భట్టి విక్రమార్కకు అత్యంత నమ్మకస్తునిగా దాదాపు రెండు దశాబ్దాలనుండి కాంగ్రెస్ పార్టీకి విధేయునిగా ఉంటూ వస్తున్న ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన ఒకప్పటి జర్నలిస్టు, మాజీ ఎంపీటీసీ, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావుకు సరైన సత్కారం లభించిందని మండలంలో చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన మత్కేపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటికి చైర్మన్‌గా అంబటి వెంకటేశ్వరావును చైర్మన్‌గా మరో 17 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ తాజాగా తెలంగాణ ప్రభుత్వం జీఓఆర్టీ నెంబర్ 433 ద్వారా అధికారిక ఉతర్వులు వెల్లడించింది. దీంతో చింతకాని మండలం మత్కేపల్లి(నామవరం)లో ఏర్పాటు కానున్న నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి మొట్టమొదటి చైర్మన్‌గా అంబటి వెంకటేశ్వరరావు తన పేరును చిరస్థాయిగా నిలుపుకోనున్నారు. అంబటితో పాటు డైరెక్టర్లు కూడా కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయులుగా ఉన్న కుటుంబాలకు చెందిన వారే కావడంతో వారి నిబద్ధతకు గౌరవం దక్కినట్టయింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కుడి భుజంగా ఉంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న అంబటి బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేండ్లు పార్టీని ఎక్కడా చెక్కు చెదరకుండా కాపాడలంలో భట్టి విక్రమార్క అండతో క్రమశిక్షణగా పనిచేశారు. భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు ఎన్నికల్లోనూ చింతకాని మండలంనుండి సాధ్యమైనంత మేరకు ఎక్కువ ఓట్లు పోలయ్యేలా భట్టి విక్రమార్క ఇమేజ్ తగ్గకుండా పార్టీకోసం కృషి చేశారు. సామన్య రైతు కుటంబంలో పుట్టిన అంబటి కాంగ్రెస్ పార్టికి చిన్ననాటి నుండే వీరవిధేయుడిగా ఉన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటలో ఉండే వ్యక్తి గా పేరొందారు. చింతకాని మండలంలోనే అతి చిన్న వయసులో 2004 నాగులవంచ ఎంపిటీసీ గా 550 పైగ ఓట్ల మెజారిటి గెలిచి తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారు. గడిచిన రెండు దశాబ్దాలుగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షుడిగా కొనసాగతూ.. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సూచనల మేరకు చింతకాని మండలంలో పార్టిని బలోపేతం చెయ్యడానికి విశేష కృషి చెసారు. అంబటి మాట్లాడతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క తమపై ఉంచిన నమ్మకాని నిలబెడతామని చింతకాని ముదిగొండ మండలాల రైతులకు నిత్యం అందుబాటలో ఉంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ మత్కేపల్లి నూతన మర్కెట్ నిర్మాణం త్వరతగతిన పుర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తామని అంబటి అన్నారు. తనకి ఈ అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినికి హృదయపూర్వక కృత్జ్ఞతలు తెలియజేశారు. అంబటిని నుతన మర్కెట్ కమిటి కి చైర్మన్ గా నియమించడంతో అధికారులు, నాయకులు, జర్నలిస్టులు, స్థానికులు శుభాకంక్షాలు తెలియజేశారు.



**నూతన మార్కెట్ పాలకమండలి ఇదే...**

అంబటి వెంకటేశ్వరరావు(చైర్మన్), పర్చగాని తిరుపతిరావు(వైస్ చైర్మన్), సభ్యులుగా నర్సింశెట్టి శ్రీనివాసరావు, బందెల నాగార్జున, మట్టా బాబురామిరెడ్డి, ఎస్‌కే ఖాసిం సాహెబ్, మేకపోతుల రేవతి, వడ్డెల్లి వీరరాఘువులు, భూక్యా బాలాజీ, వెంకటప్పయ్య, సత్యం గౌడ్, సింగు లక్ష్మి, మామిండ్లపల్లి రాంబాబు, దేవరపల్లి వివేకానందరెడ్డి, వీరితోపాటుగా ప్రభుత్వం తరపున నాగులవంచ పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయశాఖ ఏడీ మధిర, మత్కేపల్లి గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్,